34 మంది జూనియర్ లెక్చరర్ల నియామకం

జనగామ చౌరస్తా, మార్చి 13 : జిల్లా లోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కొత్తగా 34 మంది లెక్చరర్లు నియామకమైనట్లు డీఐఈవో కే జితేందర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 8 మంది, ధర్మకంచ జూనియర్ కళాశాలలో 4, స్టేషన్ ఘన్‌పూర్‌లో 7, నర్మెటలో 5, దేవరుప్పులలో 3, కొడకండ్ల 5, జఫర్‌గఢ్ 2 చొప్పున మొత్తం 34 మంది శుక్రవారం విధుల్లో చేరుతారని పేర్కొన్నారు.

టీబీఎన్ఆర్‌కేఎస్ మండల అధ్యక్షుడిగా రాజు

బచ్చన్నపేట, మార్చి 13 : మండల కేంద్రంలోని బచ్చన్నపేటలో గురువారం టీబీఎన్ఆర్‌కేఎస్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొమ్మగల్ల కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీబీఎన్ఆర్‌కేఎస్ జిల్లా అధ్యక్షుడు తూడి అంజయ్య పాల్గొని మండల అధ్యక్షుడిగా జేరిపోతుల రాజును ప్రకటించారు. కార్యక్రమంలో అల్వాల ఎల్లయ్య, వెంకటాచారి, వెంకటేశ్, రాజ్‌కుమార్, బాబు, కరుణాకర్‌రెడ్డి, అంజయ్య, కరుణాకర్, పుల్లయ్య, రాములు, గణేశ్, పాండురంగం, భూమయ్య, వెంకటేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

జామాయిల్ తోటలో మంటలు

నర్మెట, మార్చి 13 : మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల సమీపంలోని జామాయిల్ తోటలో గురువారం మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల వారు గమనించి పోలీసులు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను అదుపు చేశారు. కాగా, ఏటా జామాయిల్ తోటలో మంటలు చెలరేగుతున్నాయని, తోట యజమానులకు చెప్పి రాలిపోయే ఆకులను తీసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగ సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అయిన శ్రీ మహ్మద్ ఖలీల్ అహ్మద్ తండ్రి: ఇస్మాయిల్, నివాసం: ఇ.నెం.1-4-1/2, గీతానగర్, జనగామ పట్టణము. తన ఒరిజినల్ Passport No. A6856102 తేది: 13-02-2025 రోజున గీతానగర్లో ఉన్న తన ఇంటి నుండి బైక్‌పై బస్టాండ్ ఏరియా, జనగామకు వెళ్లుచుండగా మార్గ మధ్యలో ఎక్కడనో పడిపోయినది. అట్టి Passport No. A6856102 గలది ఎవరికైన దొరికినచో క్రింద తెలిపిన ఆఫీసుకు సమాచారం తెలుపగలరు.
ఇట్టి బహిరంగ ప్రకటన నా క్లయింటు కోరిక మేరకు ఇవ్వడమైనది.
సం/- ఎండబట్ల పరుషరాములు B.A, LL.B
అడ్వకేట్,
R/o Jangaon Town, Jangaon Dist.
Cell: 9441142645

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కమర్షియల్ స్పేస్‌లు అమ్మకం
★ హనుమకొండలో కిరాయిలు వచ్చు 1650, 2500, 6000 Sft. కమర్షియల్ స్పేస్‌లు తక్కువకు అమ్మకానికి కలవు. వెంటనే సంప్ర: సెల్: 9348199922.
NTW-332339

PLOT FOR SALE

★ జనగామ కలెక్టరేట్‌కు & కొత్త విమానాశ్రయం, Textile Parkకు అతి చేరువలో DTCP/RERA approved Layoutతో గజం కేవలం 5,499/-కి పొందండి with all Developmenting. Contact: 7780324073.
NT-330714

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

జనగామ జిల్లా ప్రధాన దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దపెండ్యాల మదర్ థెరిస్సా అనాథ ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న జాగృతి నాయకులు

మేడారంలో ప్రత్యేక పూజలు చేసిన జనగామ బీఆర్ఎస్ యూత్ నాయకులు

ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

కేక్‌లు కట్ చేసి, పండ్లు పంపిణీ చేసిన బీఆర్ఎస్ నాయకులు

జనగామ (నమస్తే తెలంగాణ)/జనగామ చౌరస్తా/స్టేషన్‌ఘన్‌పూర్: భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జాగృతి జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి అధ్వర్యంలో జనగామలోని జిల్లా కార్యాలయంలో కేక్ కట్‌చేశారు. జిల్లా కోకన్వీనర్ కావేరి వినయ్, విద్యార్థి విభాగం జిల్లా నాయకుడు ఎడ్ల దుర్గాప్రసాద్, నియోజకవర్గ నాయకులు పారప్ నవీన్, పాలకుర్తి నాయకులు మహ్మద్ ఆదిక్ బాష తదితరులు పాల్గొన్నారు. అలాగే, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు కవిత పుట్టినరోజు సందర్భంగా మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం ప్రభుత్వ జిల్లా దవాఖానలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. సాయంత్రం రంజాన్ పురస్కరించుకొని ముస్లింలకు జామియా మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో మాదంశెట్టి రమేశ్‌చంద్ర(ఐస్‌క్రీమ్ రామ్), బీఆర్ఎస్ నాయకులు ఎండీ మాజీద్, ఎండీ అన్వర్, ఎండీ సలీం, మసిఉర్ రెహమాన్, ఎండీ యాకూబ్, జహంగీర్, గులాం, అనంతుల ఆంజనేయులు, రఘు ఠాగూర్, సుల్తాన్ గోవిందర్‌రెడ్డి, సౌడా మహేశ్, ఎండీ ఫయాజ్, అరుణ్ యాదవ్, ఎండీ ఆజం అలీ, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే, మేడారంలో బీఆర్ఎస్ పట్టణ యువజన అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ ఆధ్వర్యంలో 20వ వార్డు అధ్యక్షుడు దామెర రాజు, అశోక్, సురేశ్, ధనరాజ్ ప్రత్యేక పూజలు చేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధి పెద్దపెండ్యాల లోని మదర్ థెరిసా అనాథ ఆశ్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు పసునూరి మురళి ఆధ్వర్యంలో అన్నదానంతోపాటు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా కోకన్వీనర్ కావేరి వినయ్, విద్యార్థి విభాగం నాయకులు ఎడ్ల దుర్గాప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.


గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

రాజయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరికలు

జఫర్‌గఢ్, మార్చి 13 : మండలంలోని రఘునాథపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ రాజయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రవి ఆధ్వర్యంలో ఆయా పార్టీల కార్యకర్తలు పది మంది వరకు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే రాజయ్య గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మాజీ ఎమ్మెల్యే సుధాకర్‌రావు వర్ధంతి

దేవరుప్పుల, మార్చి 13 : మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్‌రావు ప్రథమ వర్ధంతిని గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్ష,కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి నేతృత్వంలో సుధాకర్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో సుధాకర్‌రావు మండలానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ఇటు వైద్యంలో, అటు ప్రజాసేవలో ఆయన పేరు ప్రఖ్యాతులు సాధించారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనంతోజు కృష్ణమూర్తి, కుతాటి నర్సింహులు, జేరిపోతుల సాయిలు, లవుడ్యా ఉపేందర్, బిల్ల యాదవరెడ్డి, జాటోతు అమర్‌సింగ్, తాటిపల్లి మహేశ్, బిచ్చు, సుందర్, దౌపాటి మల్లయ్య, చింత శ్రీను, మేకపోతుల నర్సింహులు, గుండె రమేశ్, శ్రీకాంత్, జోగు కిరణ్, భూక్యా రమేశ్, ఆనంద్, సామ్రాట్ చింత ప్రవీణ్ పాల్గొన్నారు.

మాదాపురం పాఠశాలలో హోలీ సంబురాలు

వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

దేవరుప్పుల, మార్చి 13 : మాదాపు రం ప్రాథమిక పాఠశాలలో గురువారం హోలీ సంబురాలు జరుపుకున్నారు. హెచ్ఎం నల్ల లలిత నేతృత్వంలో విద్యార్థులతో పాటు తల్లులు పాల్గొని రంగులు, పువ్వులు చల్లుకున్నారు. విద్యా కమిటీ చైర్మన్ శ్యామల, ఉపాధ్యాయులు సుర్జీత్, జీవన్, అంగన్‌వాడీ టీచర్లు రజిత, విజయ పాల్గొన్నారు.

ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలి

మాట్లాడుతున్న నర్సింహులు

జనగామ రూరల్, మార్చి13 : ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టి, కాపాడాలని జిల్లా భూగర్భ జల శాఖ జియాలజిస్టు చిందం నర్సింహులు అన్నారు. గురువారం మండలంలోని పెద్దపహాడ్‌లోని ఉన్నత పాఠశాలలో ఆవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సంవృద్ధిగా కురవాలంటే మొక్కలను పెంచి, రక్షించుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడుగంతలు ఏర్పాటు చేయాలన్నారు. వీటిపై భావితరాలకు అవగాహన కల్పించాలని భూగర్భ జలశాఖ సహకారంతో మార్పు సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీహరి, జిల్లా జియాలజిస్టు ప్రసాద్, కార్యదర్శి శ్యామల, ఏఈవో మమత, మార్పు సొసైటీ అధ్యక్షుడు పోరెల్ల విప్లవ కుమార్, లక్ష్మయ్య, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ఎండుతున్న పంటలు

- సీఎం పర్యటనలోపు సాగు నీరు అందించాలి
- ఎకరానికి రూ.50 వేలు నష్ట పరిహారం చెల్లించాలి
- కలెక్టరేట్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన

ఎండిపోయిన వరి కంకులతో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

జనగామ చౌరస్తా, మార్చి 13 : కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో వరి, మక్కజొన్న పంటలు ఎండుతున్నాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండీ అబ్బాస్ అన్నారు. గురువారం జనగామ కలెక్టరేట్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎండిపోయిన వరి కంకులతో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. ముఖ్య అతిథిగా అబ్బాస్ హాజరై మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డికి పరిపాలన అనుభవం లేకపోవడం, ప్రభుత్వానికి ముందు చూపు రాకపోవడం వల్ల దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా జిల్లాలోని 8 రిజర్వాయర్లు, 769 చెరువులు, కుంటలకు అవసరమైన సాగునీటిని అందించలేకపోయారని విమర్శించారు. సకాలంలో సాగు నీరు ఇవ్వకపోవడంతో జిల్లాలో 50 శాతం వరి, మక్కజొన్న పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. రైతులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 16న స్టేషన్ ఘన్‌పూర్ పర్యటనకు వస్తున్నారని, ఆ లోపు జిల్లాలో ఎండుతున్న పంట పొలాలకు సాగునీరు అందించాలన్నారు. అలాగే, ఎండిన పంటల సర్వే నిర్వహించి ఎకరానికి రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకుంటే రైతుల ఆగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, నాయకులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, బూడిద గోపి, జోగు ప్రకాశ్, సుంచు విజేందర్, ఉపేందర్, దేవదానం, సౌందర్య, శేఖర్ పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, మార్చి 13 : సీఎం రేవంత్‌రెడ్డి జనగామ జిల్లా(స్టేషన్ ఘన్‌పూర్) పర్యటన సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్ సింగ్, వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్‌లో జరిగే సీఎం పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. సీఎంతో పాటు వీవీఐపీలకు అన్ని వసతులను సమకూర్చాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. హెలీప్యాడ్ వద్ద అగ్నిమాపక వాహనంతో పాటు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ప్రతి కంపార్ట్‌మెంట్‌కు ఇద్దరు ఏఎన్ఎంలను నియమించాలన్నారు. సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, ఆర్డీవోలు గోపీరామ్, వెంకన్న, జడ్పీ సీఈవో మాధురీ కిరణ్ చంద్రషా, డిప్యూటీ సీఈవో సరిత, డీపీవో స్వరూప, డీఆర్డీవో వసంత, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

19లోపు ఓటరు జాబితా సవరించాలి

నూతన ఓటరు జాబితా సవరణతో పాటు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలను ఈ నెల 19లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి ఆయన జనగామ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఓటరు జాబితా సవరణ చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఆర్డీవోలు, తహసీల్దార్ల ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీకాంత్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఆత్మరక్షణ కోసమే మార్షల్ ఆర్ట్స్ శిక్షణ

కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

జనగామ రూరల్, మార్చి13 : బాలికల ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ లాంటి విద్యలు నేర్చుకోవాలని కేజీబీవీ ప్రత్యేక అధికారి రాణి అన్నారు. గురువారం మండలంలోని చౌడారం కేజీబీవీలో లక్ష్మీబాయి ఆత్మ రక్ష ప్రశిక్షణ కార్యక్రమంలో భాగంగా సర్వశిక్ష అభియాన్ ఆధ్వర్యంలో విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ మాస్టర్ ఓరుగంటి సంతోష్ కుమార్ మూడు నెలల కరాటే, సెల్ఫ్ డిఫెన్స్‌లో శిక్షణ ఇచ్చారు. గురువారం ముగింపు కార్యక్రమంలో రాణి మాట్లాడుతూ బాలికలు తీసుకున్న శిక్షణను రోజు సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో ప్రవేశపెట్టినందుకు కలెక్టర్, జీసీడీవో గౌసియా బేగం, సంతోష్ కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ మాధవి, ఉపాధ్యాయులు శ్రీలత, రాధిక పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ రాష్ట్ర కార్యదర్శిగా మోహన్‌రెడ్డి

దేవరుప్పుల, మార్చి 13 : నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోసల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మందడి మోహన్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు మెహతాబ్ రాయ్ నుంచి గురువారం నియామక పత్రం అందుకున్నట్లు మోహన్‌రెడ్డి తెలిపారు. తనను ఈ పదవిలో నియమించిన మెహతాబ్ రాయ్‌తోపాటు రాష్ట్ర చైర్మన్ గౌడపేరు చిట్టిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

పాఠశాలల్లో ఘనంగా స్వయంపాలనా దినోత్సవాలు

లింగాలఘన్‌పూర్/దేవరుప్పుల/జనగామ రూరల్/జఫర్‌గఢ్, మార్చి 13 : జిల్లాలోని పలు పాఠశాలల్లో గురువారం స్వయం పాలనా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి వారికి పాఠాలు బోధించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. లింగాలఘనపురం మండలంలోని నెల్లుట్ల ఎంపీపీఎస్‌లో హెచ్ఎం చింతల సమ్మక్క అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పీఎస్ఎస్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీలత, ఉపాధ్యాయులు ఎం కుమారస్వామి, ఎం మంజుల, కే సునీతాదేవి, పీ రాజశంకర్, డీ ఉషారాణి, టీ సౌజన్య పాల్గొన్నారు. దేవరుప్పుల మండలం కోలుకొండ ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వయం పాలన కార్యక్రమంలో ఎంఈవో కళావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను ఉపాధ్యాయులు రమాదేవి, సుజాత, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, విజయ సన్మానించారు కార్యక్రమంలో హెచ్ఎం శంకరయ్య, విద్యా కమిటీ చైర్మన్ సులోచన, ఉపాధ్యాయుడు రామన్న పాల్గొన్నారు. జనగామ మండలం చీటకోడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం ఆలేటి రాజారెడ్డి, ఉపాధ్యాయులు సుశీల, శ్రీసుందర్ రాజ్ సింగ్, శ్రీరామమూర్తి, శ్రీనివాస్, నరసింహులు పాల్గొన్నారు. జఫర్‌గఢ్ మండలం కూనూరు ప్రభుత్వ పాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో రఘునందన్‌రెడ్డి హాజరై విద్యార్థులను అభినందించారు. స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం ఎండీ ఫర్వేజ్, హెచ్ఎం కే సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘన్‌పూర్ : నెల్లుట్ల పీఎస్‌లో..

దేవరుప్పుల : కోలుకొండ పాఠశాలలో

జనగామ రూరల్ : చీటాకోడూర్ స్కూల్‌లో..

జఫర్‌గఢ్ : కూనూరు పాఠశాలలో..

ప్రశాంతంగా కొనసాగుతున్న పరీక్షలు

ఏడో రోజు 95.36 శాతం హాజరు నమోదు

జనగామ చౌరస్తా, మార్చి 13 : ఇంటర్మీడియట్ ఫస్టియర్ థియరీ వార్షిక పరీక్షలు గురువారం జనగామ జిల్లాలో సజావుగా కొనసాగాయి. ఏడో రోజు జిల్లాలోని 17 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన మ్యాథ్స్ పేపర్-1 బీ, జువాలజీ, హిస్టరీ పరీక్షలకు జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 4185 మంది హాజరుకావాల్సి ఉండగా, 3991 మంది విద్యార్థులు హాజరైనట్లు ఇంటర్ పరీక్షల నిర్వహణ కమిటీ జిల్లా కన్వీనర్, డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. మరో 194 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 95.36 శాతం హాజరు నమోదైనట్లు వెల్లడించారు.

రేపు ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధా ప్రారంభం

జనగామ చౌరస్తా, మార్చి 13 : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 3, 4, 5వ తరగతి చదివే విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడానికి శనివారం కృత్రిమ మేధా(ఏఐ) ప్రారంభించనున్నట్లు విద్యాశాఖ రాష్ట్ర కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. గురువారం హైదరాబాద్ నుంచి విద్యాశాఖ కమిషనర్ ఈవీ నర్సింహారెడ్డితో కలిసి జనగామ కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాతో నూతన విద్యా విధానంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా యోగితా రాణా మాట్లాడుతూ మౌలిక భాషా, గణిత సామర్థ్యాల సాధన(ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమంలో భాగంగా కృత్రిమ మేధాను ఉపయోగించి బోధనను మరింత మెరుగుపరచనున్నట్లు తెలిపారు. ఏఎక్స్ఎల్, ఏక్ స్టెప్ ఫౌండేషన్ సహకారంతో మొదటి దశలో పైలెట్ ప్రాజెక్ట్‌గా జనగామ జిల్లాతో కలిపి ఆరు జిల్లాల్లో దీన్ని ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి జిల్లా నుంచి ఒక అకడమిక్ మానిటరింగ్ అధికారి, ఒక మండల విద్యాధికారి, ఒక పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయుడు, ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడితో కలిపి నలుగురికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ జిల్లాలోని 17 ప్రాథమిక పాఠశాలల్లో కృత్రిమ మేధా ద్వారా బోధన అభ్యసన జరుగుతుందన్నారు. జనగామ మండలంలోని మరిగడి ఎంపీపీఎస్, బచ్చన్నపేట మండలం ఇటుకాలపల్లి ఎంపీపీఎస్, దబ్బకుంటపల్లి ఎంపీయూపీఎస్, చిల్పూరు మండలం రాజవరం ఎంపీపీఎస్, లింగంపల్లి ఎంపీపీఎస్, శ్రీపతిపల్లి ఎంపీపీఎస్, దేవరుప్పుల మండలం నీర్మాల ఎంపీపీఎస్, కొడకండ్ల మండలం పాకాల ఎంపీయూపీఎస్, లింగాల ఘనపురం మండలం కళ్లెం ఎంపీపీఎస్, నేలపోగుల ఎంపీయూపీఎస్, పాలకుర్తి మండలం బొమ్మెర ఎంపీపీఎస్, తొర్రూరు(జే) ఎంపీపీఎస్, చెన్నూరు ఎంపీపీఎస్, తరిగొప్పుల మండలం అబ్దుల్ నాగారం ఎంపీపీఎస్, జఫర్‌గఢ్ మండలం తిడుగు ఎంపీపీఎస్, హిమ్మత్‌నగర్ ఎంపీపీఎస్‌ను మొదటి దశలో పైలెట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఈవో రమేశ్, ఏఎంవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పేషెంట్లకు జుట్టు దానం

జుట్టు దానం చేసిన శరత్

జనగామ చౌరస్తా, మార్చి 13 : హైదరాబాద్‌లోని 'హెయిర్ డొనేషన్ ఫర్ క్యాన్సర్ పేషెంట్స్' సంస్థకు గురువారం తన హెయిర్ డోనేట్ చేసి జనగామ జిల్లాకు చెందిన రేవన్ జాయ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాటికాయల శరత్ మానవత్వాన్ని చాటుకున్నారు. జఫర్‌గఢ్ మండలం హిమ్మత్ నగర్‌కు చెందిన శరత్ 12 ఏళ్లుగా రేవన్ జాయ్ స్వచ్ఛంద సేవా సంస్థ పేరిట ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది పేదలు, పిల్లలు, మహిళలకు తన వంతు సాయం అందిస్తున్నట్లు తెలిపారు. క్యాన్సర్ బారిన పడి జుట్టును కోల్పోయిన నిరుపేద మహిళల కోసం మూడేళ్లుగా శ్రద్ధతో 25 ఇంచుల పొడవైన జుట్టును పెంచి, దాన్ని దానం చేసినట్లు తెలిపారు. సదరు సంస్థ ద్వారా అవసరార్థులైన మహిళా క్యాన్సర్ పేషెంట్లకు ఈ హెయిర్స్‌ను విగ్గు రూపంలో అందజేస్తారని పేర్కొన్నారు. ఇంకా ఎవరైనా మానవతా వాదులు తమ జుట్టును హెయిర్ డొనేషన్ సంస్థకు దానం చేయాలనుకుంటే ఆ సంస్థ చైర్మన్ ఎనుముల శివ 9666406586, అవయవ దానం గురించి అమ్మ ఆర్గాన్ డొనేషన్ సంస్థ చైర్మన్ ఈశ్వర లింగం 9491074940 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పరీక్ష ప్యాడ్‌లను అందిస్తున్న పూర్వ విద్యార్థి గుండె లక్ష్మణ్

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేత

స్టేషన్‌ఘన్‌పూర్, మార్చి 13 : మండలంలోని సముద్రాల ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు గుండె రామ్, లక్ష్మణ్(కవలలు) తమ జన్మదినం సందర్భంగా గురువార